

గణతంత్ర దినోత్సవ కవాతు రిహార్సల్స్

- పకడ్బందీగా వేడుకల ఏర్పాట్లు
- గౌరవ వందనం స్వీకరించిన అడిషనల్ ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ ఎస్ఆర్.రాజశేఖర్ రాజు పరిశీలించారు. శనివారం చిత్తూరు జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ పెరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవం పురష్కరించుకొని జిల్లా ఎస్పీ విఎన్.మణికంఠ చందోలు ఆదేశాల మేరకు పెరేడ్ రిహార్సల్ నిర్వహించడం జరిగింది. ఈ పెరేడ్ రిహార్సల్‌కు అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు విచ్చేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏఆర్ అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్ గారితో కలిసి పెరేడ్ నిర్వహణను పరిశీలించి ముఖ్యఅతిథులు హాజరు, వారి సీటింగ్, జాతీయ పతాక ఆవిష్కరణ, జాతీయ జెండాకు గౌరవ వందనం చేయడం, పరిశీలన వాహనంపై వెళ్లి పరేడ్ పరిశీలించడం, తదితర అంశాలపై రీహార్సల్ చేయించారు. పెరేడ్‌లో సివిల్, ఏఆర్, హోంగార్డ్స్, ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పెరేడ్‌ను చక్కగా ప్రదర్శించారని, 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీ ప్రదర్శనతో ప్రజలను అలరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్‌డి ఎస్‌పిలు చిన్నికృష్ణ, మహబూబ్ బాష, ఆర్ఐ అడ్మిన్ సుధాకర్, ఆర్ఐ ఎంటిఓ భాస్కర్, ఆర్ఐ హోం గార్డ్స్ చంద్రశేఖర్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ రాజశేఖర్

ఎస్పీకి పురస్కారం



ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం అందుకుంటున్న ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 2024వ సంవత్సరంలో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను 'ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం'ను చిత్తూరు జిల్లా ఎస్పీ విఎన్.మణికంఠ చందోలు అందుకున్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో పురస్కారం, సర్టిఫికేట్ ఎస్పీ అందుకున్నారు. 2024వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లాలో ఎన్నికలను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు పారదర్శకతతో ఎన్నికలను నిర్వహించి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు గాను ఎస్పీకి 'ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం'ను డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఏపీ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో రాష్ట్ర సిఎస్ కె.విజయానంద్ అందించారు. 2024 ఎన్నికలు పారదర్శకత, శాంతిభద్రతలతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినందుకు, చిత్తూరు జిల్లా అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు సమర్ధవంతంగా కేటాయించిన విధులను నిర్వహించారని, జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వీవోఏలకు 7 నెలల బకాయి వేతనాలు ఇవ్వాలి

27-29తేదీల్లో మౌన దీక్ష

డిఆర్‌డిఏ పీడీకి సిఐటియు వినతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వీవోఏలకు ఏడు నెలల బకాయి ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా 27, 28, 29 కలెక్టరేట్ వద్ద మౌన దీక్ష చేస్తున్నామని శనివారం డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ వెలుగు యానిమేటర్ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ అధ్యక్షుడు జీను రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ ఏడు నెలలుగా వేతనాలు రాకపోతే వీవోఏలు ఎలా పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అక్రమంగా తొలగింపులు తీవ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏపీఎం, సీసీలు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి, వీవోఏలను తొలగిస్తున్నారని దీని మానుకోవాలన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. అధికారంలో ఉన్న నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే ఎలాంటి వేధింపులు ఉండవని హామీలు ఇచ్చి ప్రస్తుతం గత ప్రభుత్వం కంటే తీవ్రస్థాయిలో అక్రమంగా తొలగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. చిరుఉద్యోగులపై కక్ష్య సాధింపు చర్యలు ఏమిటి అని ప్రశ్నించారు. పనిభారం తీవ్రంగా ఉందని ఒత్తిడి మానుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో తొలగించిన వారు హైకోర్టును సంప్రదించగా కోర్టు స్పష్టంగా అదేలు ఆదేశాలిస్తూ ఉన్న వారిని కొనసాగించాలని ఆదేశాలను జిల్లాలో అధికారులు పాటించకపోవడం కోర్టు ధిక్కరణ అవుతుందని తెలిపారు. కోర్టు ఆదేశించిన వారందరినీ కొసాగించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల సమస్యలపై స్పందించి బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

జిల్లా పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తాం : పీడీ హామీ

జిల్లా పరిధిలో ఉన్న వీఓఏల సమస్యలను పరిష్కరిస్తామని నిబంధనలకు విరుద్ధంగా పాటిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన పీడీకి యూనియన్ నాయకులు అభినందనలు తెలియజేశారు.


డిఆర్‌డిఏ పీడీకి వినతి పత్రం అందిస్తున్న వీవోఏల సంఘం నాయకులు

జర్నలిస్టుల సంక్షేమే ఏపీడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం



ఎపిడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు నియోజకవర్గ కమిటీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జర్నలిస్టు సంక్షేమ ధ్యేయంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భవించిందని రాష్ట్ర నాయకులు కె.జయరాజ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం చిత్తూరులోని ఫెడరేషన్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు నియోజకవర్గ కార్యవర్గాన్ని జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆలకుంట కేశవులు సిటీ కేబుల్, ప్రధాన కార్యదర్శిగా కే.బాలసుబ్రమణ్యం ప్రజాశక్తి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సత్యం ప్రసాద్ సుమన్ టీవీ, ఉపాధ్యక్షులుగా సురేంద్ర రెడ్డి ప్రజాశక్తి, బి.మురళీకష్ణ సెవెన్ హిల్స్ టీవీ, తులసి రామ్‌రెడ్డి మనం దినపత్రిక, సంయుక్త కార్యదర్శులుగా ఉమాశంకర్ సూర్య దినపత్రిక, కుభేంద్రన్ దినకరన్, ఉదయ్‌కుమార్ సీకేఎన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా విజయ్‌కుమార్ ఆంధ్రప్రభ, కోశాధికారిగా ఎం.నాగరాజు విన్ టీవీ, ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు జిల్లా ఎన్నికల అధికారి జయచంద్ర ప్రకటించారు.

నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక



బంగారుపాళ్యం: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పూతలపట్టు నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర తెలిపారు. శనివారం నియోజకవర్గం స్థాయి సర్వసభ్య సమావేశం కాణిపాకంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కో కన్వీనర్ ఆర్.చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పకటించారు. అధ్యక్షులుగా లక్ష్మీపతి (టీవీ9) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జె.సురేంద్ర (7 హిల్స్ టీవీ), గౌరవ అధ్యక్షులుగా మంజునాథ్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా చిరంజీవి, (సూర్య), బాల (మనం), జ్యోతినాథ్ (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా శంకరన్ (ప్రజాశక్తి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామ్ కుమార్, (టాక్ ఆఫ్ ద టౌన్) జాయింట్ సెక్రటరీలుగా ప్రతాపరెడ్డి, (స్వర్ణ సాగరం), ఎస్.నాగరాజు (మన న్యూస్), కోశాధికారిగా బాలాజీ (ఎన్ఎస్ టివి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సాదర స్వాగతం పలికారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం శనివారం బెంగళూరుకు చేరుకున్న నారా భువనేశ్వరికి బెంగళూరు విమానాశ్రయంలో ఎమ్మెల్యే గురజాల పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి బెంగళూరు ఐటిఐ గేట్ ప్రాంగణంలో బెంగళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.


నారా భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న ఎంఎల్‌ఏ గురజాల

108 వాహనంలో ప్రసవం

ప్రజాశక్తి- విజయపురం (నగరి): నెలలు నిండిన గర్భిణికి పురుటి నొప్పులు రావడంతో ఆమెను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నింద్ర మండలంలోని కొప్పేడు గ్రామానికి చెందిన జ్యోతిక (23) నిండు గర్భిణి. ఆమెకు శనివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా ఆస్పత్రి ప్రవేశ మార్గమధ్యంలోనే ప్రసవించింది. పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఆమెను నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు.



కుటుంబాన్ని గుర్తుపెట్టుకోండి



సభలో మాట్లాడుతున్న ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కుటుంబాన్ని గుర్తుపెట్టుకుని జాగ్రత్తగా వాహనాన్ని నడపితే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చు అని వాహన చోదకులకు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు దిశా నిర్దేశం చేశారు. శనివారం చిత్తూరులోని క్యామ్ ఫోర్డ్ స్కూల్లో జరిగిన 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపికి డిటిసి నిరంజన్ రెడ్డి, యం.వి.ఐ అధికారులు రాజేశ్వరరావు, నర్సింహులు, ట్రాఫిక్ సిఐ నిత్యాబాబులకు ఆ పాఠశాల కరస్పాండెంట్, అధ్యాపకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల అవగాహన సదస్సును ప్రారంభించారు. ఎంపి మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఏకాగ్రతగా జాగ్రత్తలు పాటించి వాహనాలను నడిపితే సురక్షితంగా తమ గమ్యాలను చేరుకోవచ్చునన్న విషయాన్ని ప్రతి వాహనచోదకుడు గ్రహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలను చేపడుతుందని ఇందులో భాగంగానే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు శ్రీకారం చుట్టుందని ఆయన గుర్తు చేశారు. ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ వాహనాల కండీషన్ను వాహన చోదకులు ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు చెక్ పెట్టగలమన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఆర్టిఏ అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలియజేశారు.

ఉండేనా... ఊడేనా...

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 2024 ఎన్నికలో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమల్లో ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సామాజిక పింఛన్ల కుదింపులపై దృష్టి పెట్టింది. మొదటగా వికలాంగ పింఛన్స్‌లో అనేక అక్రమాలున్నాయంటూ ఫైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సర్వే నిర్వహించిది. సర్వేలో అనర్హులున్నారంటూ ఏరివేత కార్యాక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఉన్న వికలాంగ పింఛన్ల సర్వే ఇప్పటికే జిల్లాలో ప్రారంభమైంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి సర్వే పూర్తి చేసి అనర్హుల జాబితా ప్రకటించి పింఛన్లు రద్దు చేయనున్నారు. ఇదే క్రమంలో జిల్లాలోని వివిధ రకాల సమాజిక పింఛన్ల సర్వేను కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా గత ఎన్నికల్లో ప్రస్తుత అధికార పార్టీకి వ్యతిరేకంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పని చేసిన వారు. వైసిపికి అధికంగా ఓట్లు వచ్చిన ప్రాంతాలను టార్గెట్ చేస్తారని సామాజిక పింఛన్‌దార్లు ఆందోళనకు గురి అవుతున్నారు. ప్రభుత్వం పారదర్శంగా సర్వే నిర్వహించి అనర్హులను గుర్తించాలని రాజకీయ కక్షతో పింఛన్ల ఏరివేతకు పూనుకుంటే ప్రజాప్రతిఘటన తప్పదంటున్నారు. ఇప్పటి జిల్లాలో ప్రారంభమైన వికలాంగ పింఛన్ల సర్వేలో వైద్యబృందం సదరం క్యాంపులు నిర్వహిస్తూ పింఛన్ పొందుతున్న వికలాంగులు అర్హుల అనర్హులా అని గుర్తింపు ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇందు కోసం జిల్లాలో సదరం క్యాంపులు ప్రాంరభమైయ్యాయి. ఈ క్యాంపులో డాక్టర్ల బృందాలకు స్థానిక అధికార పార్టీ నేతల నుండీ తమవారికి సంబంధించి తమ వారికి అనుకూలంగా రిపోర్టులు పంపాలంటూ ఒత్తిళ్ళు చేస్తున్నట్లు సమాచారం. డాక్టర్ల బృందం సర్వే పూర్తి చేసిన తరువాత వచ్చే రిపోర్టుల మేరకు అనర్హుల జాబితా తయారు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనర్హుల పింఛన్స్ రద్దు చేసేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. వికలాంగ పింఛన్ల సర్వే తరువాత వివిధ రకాల సామాజిక పింఛన్స్ లబ్ధిదార్ల సర్వే కూడా నిర్వహించనున్నట్లు సమాచారం. ఇలా సర్వేల పేరితో అనర్హులుగా తెల్చి సామాజిక పింఛన్ లబ్దిదార్లను కుదించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నస్తోంది. చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం వివిధ రకాల సమాజిక పింఛన్లు 2,67,240 ఉన్నాయి. సర్వేల తరువాత ఎంత మంది అర్హులుగా తెలుతారో వేచిచూడాలి.

ఓటు హక్కు వినియోగించుకోవాలి : జెసి


చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి శనివారం చిత్తూరు పట్టణ గాంధీ విగ్రహం నుండి నాగయ్య కళాక్షేత్రం వరకు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానవహారం చేపట్టారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జెసితోపాటు అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఎఫ్ఓ భరణి, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, నగర కమిషనర్ నరసింహ ప్రసాద్, చిత్తూరు తహశీల్దార్ కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి జి.విద్యాధరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ఎంతో విలువైనదని, వజ్రాయుధవం వంటిదని అన్నారు. ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకుని వారి అమూల్య మైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని తెలిపారు.

దేశ పౌరులు తమ ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ్ రావు తెలిపారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పూతలపట్టు: ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకొని మెలగాలని పూతలపట్టు తహశీల్దార్ గుర్రప్ప కోరారు. శనివారం జాతీయ వాటర్ల దినోత్సవం సందర్భంగా పూతలపట్టు మండల కేంద్రంలో డిటి మహేశ్వరి, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధికారులు కలిసి పురవీధుల్లో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ, అనంతరం జాతీయ రహదారిపై మానవహారం చేపట్టారు.

నింద్ర: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని ఎమ్మార్వో శేషగిరి రావు, సిబ్బంది, ఎంఈవో శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు బ్యానర్లు చేతపట్టి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

బంగారుపాళ్యం: 18 సంవత్సరాల నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ కూడలీలో ఆర్‌డిఓ భవాని ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, తహశీల్దర్ ఇన్బనాథన్, ఎంపీడీవో ఖాదర్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు. టికెసీ జూనియర్ కళాశాల, ఎస్‌విసిఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వరహించారు.

సోమల: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బెన్ను రాజ్ అన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లకు సన్మానం నిర్వహించారు. ఎంపీడీవో నారాయణ, ఎంఈఓ శివరత్నమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్, వీఆర్వోలు, జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రజలు మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.

సదుం లో ఘనంగా జాతీయ ఓటర్లు దినోత్సవం :

కార్వేటినగరం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి బహుమతులను అందించారు. విద్యాశిక్షణా సంస్థ(డైట్)లో ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గాయత్రీదేవీ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.


నగరిలో..

తవణంపల్లి: ఎంఆర్ఓ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి హైస్కూల్‌లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ ఓటర్లను శాలువలు కప్పి సన్మానించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

సదుం: తహసీల్దార్ మారూఫ్ హుస్సేన్, ఎంపిడిఓ డిఎస్.హరి బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండీ సదుం బస్టాండ్ వరకు రెవెన్యూ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, కళాశాల విద్యార్థులు ర్యాలీ, సదుం బస్టాండ్ కూడలిలో మానవ హారం నిర్వహించారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవంను విద్యార్థులతో కలిసి మండల తహసీల్దారు ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ దొరస్వామి, వీఆర్వోలు వీఆర్ఏలు విద్యార్థులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: 18 సంవత్సరాల నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి డిప్యూటీ తహశీల్దార్ కోమలి తెలిపారు. పచ్చికాపల్లం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సిద్ధయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. విఆర్ఓ విజయ భాస్కర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, **గంగాధర నెల్లూరు:** డిప్యూటీ కలెక్టర్ వెంకటశివ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా శనివారం రెవెన్యూ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బస్టాప్ కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. తహసిల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ మోహన్ రాజా, ఎంఈవో ఆంజనేయులు శెట్టి, ఆర్ఐ ఏకాంబరం పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్లలో జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండు నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్ లోకేష్ తమ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను శాలువాలతో సత్కరించారు. ఆర్ఐ సుధాకర్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.ముబారక్ బాషా, వీఆర్వో సురేంద్ర, ఎంఈఓ శ్రీనివాసులు, వీఆర్ఏలు ఎస్.ఇర్ఫాన్ అలీ, లక్ష్మణ పాల్గొన్నారు.

వీకోట : వీకోటలో తహశీల్దార్ పార్వతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆర్ఐ మోహన్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.



పలమనేరులో..

కుప్పం టౌన్ : వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, కుప్పం పట్టణ పరిధిలోని దలవాయి కొత్తపల్లిలో మాజీ సర్పంచ్ మణి ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణమూర్తి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి, ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పరమ సముద్రం ప్రాంతంలో వృద్ధ ఓటర్లను ప్రతాప్ సింహ సన్మానించారు.

విజయపురం (నగరి): ప్రజాస్వామ్యం ఓటుతోనే సాధ్యమని ఆర్డీవో భవానీశంకరి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను తెలిపే వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, సీఐ మహేశ్వర్, ఆర్ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.

శాంతిపురం: ఓటు హక్కును ఒక బాధ్యతగా వహించి ఓటర్లు నిర్భయంగా వినియోగించుకోవాలని తహశీల్దారు జి.శివయ్య అన్నారు. స్థానిక సచివాలయం నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వరకు వివిధ శాఖల అధికారులు, బిఎల్‌వోలు, వీఆర్వోలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటర్ల దినోత్సవం పై అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ కౌలేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, ఎంఈఓలు చంద్రశేఖర్, వెంకటయ్య పాల్గొన్నారు.

డిజిటల్ వనరులను వినియోగించుకోండి

డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్

ప్రజాశక్తి- కార్వేటినగరం: జాతీయ విద్యావిధానం 2020 అనుగుణంగా ఉపాధ్యాయులు డిజిటల్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోని విదార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శేఖర్ అన్నారు. శనివారం డైట్ ఆడిటోరియంలో తరగతి గది బోధనలో డిజిటల్ వనరుల వినియోగం అనే అంశంపై ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్జిటీ, స్కూల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాంకేతిక అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితులలో కృత్రిమ మేథ వంటి నూతన సాంకేతికాలను ఉపాధ్యాయులు అందిపుచ్చుకుని తమ తరగతి గది బోధనను మెరుగు పరుచుకోవాలని సూచించారు. శిక్షణా సంచాలకులు, డైట్ అధ్యాపకులు బి.చెంగల్ రాజు మాట్లాడుతూ కృతిమ మేథ అంశంపై ఉపాధ్యాయులకు ఇలాంటి శిక్షణా కార్యక్రమం గతంలో ఎప్పుడూ నిర్వహించలేదని శిక్షణా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వియోగం చేసుకోని మరింతగా తమ బోధనను మెరుగుపరుచుకుని విద్యార్థులకు ఆసక్తిదాయకంగా బోధించాలని పేర్కొన్నారు. రీసోర్సు పర్సన్లు నీలకంఠయ్య, మనోహర్,కల్పన, కశిరేఖ, వ్యవహరించారు. డైట్ అధ్యాపకులు, నానిచింగ్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యంత్రాలతో వరి నాట్లు



వరినాట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారిణి హేమలత

ప్రజాశక్తి - కార్వేటినగరం: యాంత్రిక వ్యవసాయంతో కూలీ ఖర్చును అధిగమించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్కేవీబీపేట గ్రామానికి చెందిన రైతు శ్రీహరి వ్యవసాయ పొలంలో యంత్రసహాయంతో వేసిన వరి నాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యాంత్రిక వవసాయంతో రైతులకు సమయంతో పాటు, ఖర్చు ఎంతో ఆదా అవుతుందని తెలిపారు. కూలీల సమస్యను అధిగ మించడానికి యాంత్రిక వ్యవసాయం అందుబాటులో ఉందని, రైతులు ప్రతి ఒక్కరూ సద్వునియోగం చేసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణం సాగు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా దుక్కి చేయడానికి రోటేవెటర్లు, వరి విత్తడానికి డ్రమ్ సీడర్లు కూడా అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఈ క్రమంలో భాగంగా యంత్రం ద్వారా వరి నాట్లు వేయడాన్ని ప్రారంభించారు. విస్తరణ అధికారి గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

దారి ఆక్రమణలు తొలగిస్తాం.. కలెక్టర్



ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని చవటగుంటలో ఉన్న ప్రధాన రహదారిని ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మండలంలో చవటగుంట కూడలి ఒక ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోయాయని వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, పిసిసి అధికార ప్రతినిధి పరదేశి, మండల అధ్యక్షులు కందుకూరి హుమేష్ చిత్తూరులోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్‌డిఓతో మాట్లాడి పరిశీలన కోసం అధికారులను పంపిస్తామని, ఆక్రమణ వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారన్నారని తెలిపారు. ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దొరస్వామి, జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు అక్బర్ ఉన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ, కృష్ణానగర్ గ్రామ సమీపంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి శనివారం టిడిపి నేతలు భూమి పూజ చేశారు. వ్యవసాయ రైతులకు లో వోల్టేజ్ ఇబ్బందులు ఎదుర్కోకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రతి సర్వీసుదారులకు ట్రాన్స్ఫార్మర్లు అమర్చి నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత దక్కిందన్నారు. రెస్కోను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు రామ్మూర్తి, నారాయణచారి, గంట్లప్ప గౌడు, కృష్ణానాయక్, కామరాజు నాయక్, సుబ్రీ, పెరుమాళ్, విశ్వనాథ్, వెంకటాచలం, చంద్రశేఖర్ రెడ్డి, మురళీమోహన్, జనసేన అధ్యక్షులు హరీష్, కూటమి నేతలు, రెస్కో సిబ్బంది పాల్గొన్నారు.

దారి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని తంబుగానిపల్లి రెవెన్యూ పరిధిలో బాబు మందడికి సంబంధించిన పొలానికి దారి సమస్య ఉన్నదని కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహాశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తంబుగానిపల్లి చెందిన బాబు మందడి పొలానికి గల దారి సమస్యను పూర్తిస్థాయిలో సర్వే చేసి వారికి దారి కల్పించాలన్నారు. విఆర్‌ఓ సురేంద్ర, విలేజ్ సర్వేయర్ సుజిత్, మండల సర్వే లావణ్యను మూడు రోజులు పాటు సర్వేలు చేపట్టి ఆక్రమణకు గురైన దారిని రాళ్లను తొలగించి ప్రభుత్వ రికార్డుల ప్రకారం శనివారం దారి చూపారు. సుమారు 15 సంవత్సరాలుగా ఉన్న దారీ సమస్య పరిష్కరించడంతో బాబు కలెక్టర్‌కు తహాశీల్దార్‌కి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

యువత క్రీడా స్ఫూర్తితో ఎదగాలి

ప్రజాశక్తి- కుప్పం టౌన్: యువత క్రీడాస్ఫూర్తితో ఎదగాలని బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు బిసి.నాగరాజు తెలిపారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడోత్సవాలు ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల తరఫున గత వారం రోజులుగా విద్యార్థులకు, అధ్యాపకులకు వార్షిక క్రీడాపోటీలు నిర్వహించారని, ఈ పోటీలు శనివారం నాటితో ముగిసిందన్నారు. యువతలో పోటీతత్వాన్ని పెంపొందించడానికి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్ రాజు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి సాగర్ రాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమానాలు అందిస్తున్న బిసి నాగరాజు

పులిచెర్లలో సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- రొంపిచర్ల: మండలంలో శనివారం మండల స్థాయిలోని గ్రామాల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధికారులు మండల అభివృద్ధి గురించి శాఖల వారీగా తెలియజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధి గురించి, సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ముఖ్యం

చల్లా రామచంద్రారెడ్డి



ప్రజాశక్తి- రొంపిచర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులతో పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా అభివృద్ధి చేయాలని అధికారులను సూచించారు. రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఆర్ఎస్‌డిటి లోకేష్, ఏపీవో బాలసుబ్రమణ్యం, నాయకులు సి.ఓబులేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, మట్టి రమణారెడ్డి, కె అమర్నాథ్ రెడ్డి, మదన్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చూడ ఛైర్‌పర్సన్ కటారి హేమలత, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విజయ ప్రకాష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య, టౌన్ ప్రెసిడెంట్ రుక్మానంద్, గుడిపాల మండల అధ్యక్షులు నాగరాజు, పెనుమూరు మండల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

'కులవృత్తులకు అండగా టిడిపి'



ప్రజాశక్తి- కుప్పం టౌన్: కులవృత్తిదారులకు అండగా తెలుగుదేశం పార్టీ నిలవడంపై కుప్పం ఈడిగ కుల సంఘం అధ్యక్షులు సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పలువురు ఈడిగ కుల సంఘం నాయకులతో కలిసి మండల తహాశీల్దార్ చిట్టిబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులుగా ఉన్న ఈడిగ కులస్తుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈడిగ కులస్తులకు ప్రత్యేకంగా మద్యం దుకాణాలను కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. అయితే గతంలో కొంతమంది దొడ్డిదారిన ఈడిగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందినట్టు అనుమానం వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ఈడిగ కులస్తుల అభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలు తప్పుదారి పట్టకుండా నూతన కులధ్రువీకరణ పత్రం పొందిన వారు మాత్రమే మద్యం దుకాణానికి అర్జీ చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరినట్టు తెలిపారు. నాయకులు నారాయణమూర్తి, త్యాగరాజు, హరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మండల యువజన విభాగ అధ్యక్షులుగా గజేంద్ర

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షులుగా గజేంద్ర ఎన్నుకున్నట్టు ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉదయ్ వంశీ తెలిపారు. ఈ సందర్భంగా గజేంద్ర మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనకు పదవిని ఇచ్చారని, తనకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు శైలేష్ బాబు, పాల్ రాజ్, సోము పాల్గొన్నారు.

రైతులే పంటను మార్కెటింగ్ చేసుకోండి



రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- వీకోట: మామిడి సాగు రైతులు తమ ఉత్పత్తులను తామే మార్కెటింగ్ చేసుకొని అధిక లాభాలు పొందాలని చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వీకోటలోని స్త్రీ శక్తి భవనంలో జిల్లా ఉద్యానశాఖవారి ఆధ్వర్యంలో శనివారం మామిడి సాగు రైతులకు నిర్వహించిన అవగాహనా సదస్సు కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత, పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ మధుసూదన్ రెడ్డి, చిత్తూరు ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ సంధ్యారాణి పాల్గొని రైతులకు సలహాలు సూచనలు అందించారు. కాయలు వృద్ధి చెందే దశలో నిమ్మకాయ సైజ్ ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మామిడిలో పూత నుండి కాయ కోత వరకు తీసుకోవలసిన సస్య రక్షణ కరపత్రాలను రైతులకు అందజేశారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన తమ ఫలసయాన్ని తామే మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మామిడికి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, మండల ఉద్యానశాఖ అధికారి లక్ష్మీప్రసన్న, మండల మామిడి రైతులు పాల్గొన్నారు.

ఇంటికో మహిళ పారిశ్రామికవేత్త కావాలి: ఎమ్మెల్యే

సభ్యులకు రూ.13.92 కోట్ల చెక్కు పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడం జరిగిందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారంమండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన మెగా రుణమేళా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ.13.92 కోట్ల మెగా చెక్కును మహిళా సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు విద్యా, ఆర్థిక, రాజకీయపరంగా అవకాశం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. మహిళల అభివృద్దే సమాజాభివృద్ధి అనే సిద్ధంతంతో మహిళా సంక్షేమానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజకంగానే గాక పారిశ్రామికంగా ఎదగాలని, మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, తహసీల్దార్ మాధవ రాజు, డీపీఎంయూ హరికృష్ణ రెడ్డి, ఏపీఎం సాయిలత, సర్పంచ్ ముంతాజ్ జమీర్‌బాష, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, జనసేన నాయకులు దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

ఎం.కొత్తూరు పాఠశాల వ్యవహారంపై అధికారుల విచారణ

ప్రజాశక్తి- విజయపురం (నగరి): కొందరు విద్యార్థుల దురుసుప్రవర్తనతో మండలంలోని ఎం.కొత్తూరు పాఠశాలకు గ్రామస్తులు తాళం వేయడం, ఇలాంటి పాఠశాల మాకొద్దు అంటూ నినదించిన వ్యవహారంపై అధికారులు దృష్టి సారించారు. శనివారం ఆర్డీవో భవానీశంకరి ఆధ్వర్యంలో ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడీ వెంకటేశ్వరి, డీవైఈవో ప్రభాకర్ రాజు, ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం, ఎక్సైజ్ డీఎస్పీ క్రిష్ణకిషోర్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు రెడ్డి, లా అండ్ ఆర్డర్ సీఐ మహేశ్వర్, సీడీపీవో కృష్ణవేణిలతో కూడిన ఒక కమిటీ పాఠశాలలో విచారణ చేపట్టింది. పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులను విడివిడిగా విచారించి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. అనంతరం ఆందోళన చేపట్టిన గ్రామస్తులతో ఆర్డీవో మాట్లాడుతూ ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని రెండు రోజుల్లో మార్పు కనిపిస్తుందన్నారు. ప్రవర్తన లోపాలున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తామని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామన్నారు. శాంతియుత వాతావరణంలో పాఠశాల సక్రమంగా జరిగేలా చూసే బాధ్యత మాదని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఎంఈవోలు తరచూ పాఠశాలను తనిఖీ చేస్తారన్నారు. విద్యార్థుల్లో దురుసు ప్రవర్తనలో మార్పు వచ్చేలా పోలీసు అధికారులు పాఠశాలకు నిర్ణీత సమయాల్లో విచ్చేసి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు.



ఉపాధ్యాయులను, గ్రామస్తులను విచారణ చేస్తున్న అధికారులు

ఘనంగా మధు శ్రీవాణి కళాశాల వార్షికోత్సవం



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపల్ కృష్ణమూర్తి

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని మధు అండ్ శ్రీవాణి కళాశాలలో శనివారం ఘనంగా వార్షికోత్సవం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు అలాగే కళాశాలకు మంచి పేరు తెచ్చి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తాను కళాశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతోమంది విద్యార్థులు ఇంజనీర్లుగా డాక్టర్లుగా స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. ముఖ్య అతిథులుగా మోటివేషనల్ స్పీకర్ రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు గోవింద రెడ్డి, బెంగళూరుకి చెందిన క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచండి..

రామాపురంలో పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో



ప్రజాశక్తి- శాంతిపురం: మండల పరిధిలోని కొలమడుగు గ్రామపంచాయతీ రామాపురం గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలు తమకు వందరోజుల పనికి అదనంగా 50 రోజులు పని కల్పించాలని ఎంపీడీవోని డిమాండ్ చేశారు. రామపురం గ్రామం వద్ద పర్కులేషన్ పని వద్ద ఉపాధి హామీ కూలీలు తాము కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని కావున 50 రోజుల పని కల్పించాలని ఎంపీడీవోను కోరారు. దీనిపై ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రామాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసి పిల్లలకు, గర్భవతులకు అందిస్తున్న పోషక మెమోను తనిఖీ చేశారు. రామపురం గ్రామ వద్ద జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనిని, రైతు నరసింహులు దానిమ్మ తోటను, అమ్మవారిపేట వద్ద గల రైతు శ్రీనివాసులు పొలంలో నాటిన కొబ్బరి మొక్కలను, రైతు గణేష్ పొలంలో గల రోజా పూల మొక్కలను పరిశీలించారు. రైతులకు సకాలంలో పండ్లు-పూల తోటలకు నెలవారి చెల్లింపులు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం అంటే తెలియని

రోజా మాట్లాడటం హాస్యాస్పదం

మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- శాంతిపురం: గడిచిన ఐదేళ్లు దోచుకోవడం, దోచింది దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ ఏనాడు పారిశ్రామిక రంగంపై జగన్ రెడ్డి పెట్టలేదని, ఐటీని సమాధి చేశాడని అసలు వరల్డ్ ఎకనామిక్ ఫారం అంటే ఏంటో పూర్తిగా అవగాహన లేని రోజా లాంటి వ్యక్తులు నేడు పెట్టుబడులపై దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. పెట్టుబడులు ఏవి అంటే ఇప్పుడే కోడి గుడ్డు పెట్టింది, గుడ్డు పొదగాలి, పెట్టవ్వాలంటూ గుడివాడ అమర్నాథ్ ఐదేళ్లు కథలు చెప్పాడని అటువంటి మీరా చంద్రబాబు గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. మీలా రాష్ట్రాభివృద్ధి పై శ్రద్ధలేని పాలన కాదు మాది. ఎముకులను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ దావోస్ నడివీధుల్లో తిరుగారని, ఐదేళ్ళలో మీరు ధ్వంసం చేసిన వ్యవస్థను సరిచేయడానికి చంద్రబాబు కాకుండా మరో వ్యక్తి ఉంటే ముప్పై ఏళ్లు అయినా సరిపోవు అని అలాంటిది కేవలం ఏడు నెలల్లోనే ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించడంలో చంద్రబాబు విజయం సాధించారని తెలిపారు. గత అరాచక పాలనలో అరాచకాలు చేసి ప్రజలను హింసించిన వారిపై చర్యలు ఉంటున్నాయని, శాంతి భద్రతలపై మాట్లాడే హక్కు వైసీపీ నాయకులకు లేదని అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న మన రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. తిరిగి గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా టిడిపి ప్రభుత్వం మార్చిందని, ఇకనైనా పద్ధతి మార్చుకొని రాష్ట్రానికి ప్రజలకు ఉపయోగపడే మాటలు మాట్లాడాలని హితువు పలికారు.

క్రైం న్యూస్

వాహనం ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిలోని బిడారిమెట్ట గ్రామసమీపంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృత్యువాత పడ్డాడు. పోలీసుల వివరాలు మేరకు చెందిన నవీన్ (27) రోడ్డుపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతను మరణించాడు. ఈ మేరకు పూతలపట్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ ఇసుక డంప్ సీజ్



ప్రజాశక్తి- విజయపురం (నగరి): నగరి మండలం ముడిపల్లికి వెళ్లే మార్గంలో గల హౌసింగ్ కాలనీ వద్ద తమిళనాడుకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఇసుక డంప్‌ను పోలీసులు శనివారం సీజ్ చేశారు. సీఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు కుశస్థలి నది నుంచి కొందరు ఇసుక తరలింపుదారులు దొంగతనంగా ఇసుకను తరలించి ముడిపల్లి వెళ్లే మార్గంలోని ప్రభుత్వస్థలంలో డంప్‌చేసి అక్కడి నుంచి ఏడుగట్లు మార్గంలో తమిళనాడుకు తరలించేందుకు సిద్ధంగా ఉంచారు. సమాచారం అందడంతో డంప్‌చేసిన స్థలానికి వెళ్లి ఇసుకను సీజ్ చేశారు. స్థానిక వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారో దర్యాప్తు చేస్తున్నామని త్వరలో వారిని అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు.

అక్రమ మద్యం దుకాణాలపై మెరుపు దాడి

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం మండల పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై పట్టణ సీఐ శంకరయ్య వారి బృందంతో కలిసి దాడులు నిర్వహించినట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కుప్పం మండల పరిధిలో అనుమతులు లేకుండా మద్యం దుకాణాలు నిర్వహించడంపై జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఉత్తర్వుల మేరకు, కుప్పం డిఎస్‌పి పార్థసారథి సూచనలతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నడుమూరు, వెండుగాంపల్లి గ్రామాల పరిధిలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలను గుర్తించినట్టు తెలిపారు. ఈ రెండు దుకాణాలలో మొత్తం 72,918 రూపాయలు విలువచేసే 56 మద్యం బాటలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే మద్యం విక్రయిస్తున్న శబరీష్, బాబు, మూర్తి (రెమో)లను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- విజయపురం (నగరి): మండలంలోని రామాపురం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయికుమార్ (38) అనే వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిరుపతికి చెందిన సాయికుమార్ నగరికి స్కూటీలో వస్తూ రామాపురం వద్ద చెన్నై నుంచి తిరుమలకు వెళుతున్న కారును అదుపు తప్పి ఢీకొన్నాడు. స్థానికులు అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ఓ ప్రైవేట్ న్యూరో ఆస్పత్రికి తరలించారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు నివాళి

ప్రజాశక్తి- విజయపురం (నగరి): నగరి మున్సిపాలిటీలో పనిచేస్తూ ఆరోగ్య సమస్యలపై పదవీవిరమణ పొందిన పి.భూపాల్ అనే శానిటరీ ఇన్‌స్పెక్టర్ శుక్రవారం సాయంత్రం మృతిచెందారు. ఆయన మృతికి నగరి మున్సిపల్ కార్యాలయ అధికారులు, పాలకవర్గ సభ్యులు నివాళులర్పించారు. కార్యాలయం వద్ద భూపాల్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. చైర్‌పర్సన్ పీజీ నీలమేఘం, వైస్ ఛైర్మన్ ఎస్.బాలన్, కమిషనర్ కృష్ణారెడ్డి, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం వల్లిగట్ల పంచాయతీ గల్లావారిపల్లి గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారిణి చందన ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 125 పశువులకు పిడుదుల మందు, 35 దూడలకు 95 ఆవులకు నట్టల నివారణ మందు 25 గర్భకోస వ్యాధి పశువులకు చికిత్స, 320 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు తాపించడం, 90 కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం జరిగిందని తెలిపారు. సిబ్బంది మహేష్, సురేష్, సహదేవ, అనూష, సుధాకర్, బలరాం, నాగరాజా పాల్గొన్నారు.

కుప్పం రూరల్ : కుప్పం మండలం వానగుట్టపల్లి గ్రామంలో పశు వైద్యాధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. పాడి రైతులకు పశు సంరక్షణపై అవగాహన కల్పించారు. రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.రాజగోపాల్, బూత్ ఇంచార్జి శివకుమార్, సర్పంచ్ పార్వతి రామచంద్ర, వార్డు సభ్యులు రఘుకుమార్, వసంత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల పనితీరు పరిశీలన



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ఎంపీడీవో బాలాజీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోగిలేరు, కొళత్తూరులో గోకులం షెడ్డుల నిర్మాణాన్ని అలాగే పంచాయతీలో జరుగుతున్న హార్టికల్చర్ పనులను పరిశీలించారు. గృహ నిర్మాణపనులను వేగవంతం చేయాలన్నారు. గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు మేరకు నిర్మాణంలో పూర్తిచేయాలని అందుకు అధికారులు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఏపీవో మురుగేష్న్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ కామాక్షి సమేతంగా మొగిలీశ్వర స్వామి ఆలయంలో శనివారం హుండీలను లెక్కించినట్టు చిత్తూరు డివిజన్ తనిఖీ అధికారి సుమన ప్రియ తెలిపారు. దేవస్థానం హుండీ ద్వారా రూ.302061లు, అన్నదానం హుండీ ద్వారా రూ.57,122లు వచ్చినట్టు తెలిపారు. గత నాలుగు నెలల కాలంలో రూ.3,59,183లు హుండీల ద్వారా ఆదాయం వచ్చిందని తెలిపారు. ధర్మకర్త విజయ కుమార్, కార్యనిర్వహణాధికారి మునిరాజ పాల్గొన్నారు.